www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 122 హైదరాబాద్ సోమవారం 21-07-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## వరంగల్‌కు క్రికెట్ స్టేడియం మంజూరు చేయండి..

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**
సీఎం రేవంత్‌రెడ్డిని వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. వరంగల్ జిల్లాకు క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సీఎం సానుకూలంగా స్పందించడంతో ఆయనకు ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్డినెన్స్.. నాన్‌సెన్స్!

- రాష్ట్రపతి వద్ద బిల్లులు పెండింగ్ ఉన్నప్పుడు ఆర్డినెన్స్ జారీ అసాధ్యం
- మొదట చట్టం, ఇప్పుడు ఆర్డినెన్స్ అని కాంగ్రెస్ సర్కారు మతి లేని పనులు చేస్తున్నది
- బిహార్‌లో పాట్నా కోర్టు కొట్టేసిన విఫల ప్రయోగాన్నే రేవంత్ ప్రభుత్వం చేపట్టింది
- 47 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి బిల్లులపై ఒక్కసారైనా రాష్ట్రపతిని కలిశారా?
- నిపుణుల్లేకుండా ఏకసభ్య కమిషన్‌లోనే కుట్ర
- రాజకీయ లబ్ధికి బీసీలను ఏమార్చే ఎత్తుగడ
- బీసీ కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు


2

## పునర్విభజనలో తక్కువ సీట్లు కేటాయిస్తామని అనడం అన్యాయం కాదా?

బీహార్ ఓటర్ల సవరణపై కేటీఆర్ ఆందోళన
దక్షిణాదికి అన్యాయం చేస్తోన్న నియోజకవర్గ పునర్విభజన
హిందీ రుద్దే ప్రయత్నాలను కేటీఆర్ ధిక్కారం


2

## రాజీనామా చేయ్యమంటే చేస్తా..

ఎమ్మెల్యే రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్!
జూన్ 30న బీజేపీకి రాజాసింగ్ రాజీనామా
సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న రాజాసింగ్
అధిష్ఠానం రాజీనామా చేయ్యమంటే చేస్తా


2

## సీఎం రేవంత్ రెడ్డి పగటికలలు కనడం మానుకోవాలి!

తెలంగాణ భవన్‌లో గంగ్ర ప్రెస్ మీట్
రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
రాష్ట్రంలో వర్షపాతంపై రివ్యూ చేశారా?
కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా సీఎం మాట్లాడరు


3

## కేసీఆర్ పదేళ్ల పాలన 'ఆహా నా పెళ్లంట'లో కోట శ్రీనివాసరావు తిన్న కోడిలా ఉండేది

రేవంత్ రెడ్డిని తిడుతుంటే తన రక్తం మరుగుతుందన్న జగ్గారెడ్డి
కాంగ్రెస్ పాలనపై సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాల్లో సమావేశాలకు సిద్ధమా? అని సవాల్
కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో ప్రజలు గెలిపించారన్న జగ్గారెడ్డి


2

## ట్రంప్ 'జెట్' వ్యాఖ్యలు

రాహుల్ గాంధీ ప్రశ్నపై తీవ్రంగా స్పందించిన బీజేపీ
ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వ్యాఖ్యలు
దేశం నిజం తెలుసుకోవాలనుకుంటోందన్న రాహుల్ గాంధీ
రాహుల్ గాంధీకి భారత్ కంటే పాక్ అంటేనే మక్కువ అని అమిత్ మాలవీయ విమర్శ
పాకిస్థాన్ అధికార ప్రతినిధిలా మాట్లాడుతున్నారని మండిపాటు


3

## జీఎస్ఐతో ఎస్ఎల్‌బీసీపై సర్వే

ఏరియల్ లైడార్ సర్వేను త్వరగా పూర్తి చేయాలి
విపత్తు నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్ ఆదేశం



**హైదరాబాద్ జూలై 20 (సిద్దిపేట పవర్):**
ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణకు సంబంధించి జీఎస్ఐ (జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా), ఎన్జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్)తో వెంటనే సర్వే నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వానకాలం పంటలకు సమృద్ధి గా నీరు అందించాలని తెలిపారు. సచివాలయంలో శనివారం నీటిపారుదల శాఖ ప్రధానకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, సలహాదారు అదిత్యనాథ్‌దాస్, సహాయ కార్యదర్శి కే శ్రీనివాస్, ఈఎన్సీలు అంజాద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేశ్‌బాబు, ఇతర ఉన్నతాధికారుల తో మంత్రి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వానకాలం పంటలకు నీటివిడుదల, ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ, ఇరిగేషన్‌శాఖ భూముల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడూతూ.. సాగునీటి విడుదలపై రూట్‌మ్యాప్ రూపొందించుకొని

...మిగితా3లో

## రేవంత్ రెడ్డి పదవిని కొనుక్కున్నారని చెప్పింది కోమటిరెడ్డి సోదరులే: జగదీశ్ రెడ్డి

వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్న జగదీశ్ రెడ్డి
వాళ్లవి అన్నీ బ్లాక్‌మెయిల్ స్టేట్‌మెంట్లేనని విమర్శ
రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేయనని రాజగోపాల్ రెడ్డి గతంలో చెప్పారన్న మాజీ మంత్రి


3

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నా!

**లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలు**

సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం
అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం


3

## విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

జులై 23 నుంచి 26 వరకు మోదీ విదేశీ పర్యటన
జులై 23 నుంచి 24 వరకు బ్రిటన్ లో పర్యటన
25, 26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటన


3



## సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు రూ. కోటి నజరానా

పాతబస్తీ కుర్రోడికి నగదు పురస్కారం ప్రకటించిన ప్రభుత్వం
ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి..
రాహుల్ సిప్లిగంజ్ యువతకు మార్గదర్శకుడు :సీఎం రేవంత్

3

# సీఎం రేవంత్ రెడ్డి పగటికలలు కనడం మానుకోవాలి!

- తెలంగాణ భవన్‌లో గండ్ర ప్రెస్ మీట్
- రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- రాష్ట్రంలో వర్షపాతంపై రివ్యూ చేశారా?
- కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా సీఎం మాట్లాడరు



**హైదరాబాద్ జూలై 20(సిద్దిపేట పవర్):**

పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరు? అని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ పగటికలలు కనడం మానుకోవాలని సూచించారు. యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తుందని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు అని విమర్శించారు. రాష్ట్రంలో వర్షపాతంపై రివ్యూ చేశారా? అని గండ్ర ప్రశ్నించారు.

తెలంగాణ భవన్‌లో గండ్ర వెంకటరమణా రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రాష్ట్రంలో రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మతం ప్రేక్షక పాత్ర పోషిస్తుంది. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లిలో ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కారు. రైతుల పక్షాన మేము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయడంలేదు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా సీఎం మాట్లాడరు. స్కూల్ పిల్లల మీటింగ్లో సైతం కేసీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు. రేవంత్ రెడ్డికి పరిపాలనపై అనుభవం లేదు. పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ ఎవరు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు. రేవంత్ రెడ్డి పగటికలలు కనడం మానుకోవాలి. రాష్ట్రంలో వర్షపాతంపై అసలు రివ్యూ చేశారా?' అని గండ్ర ప్రశ్నించారు.

# ట్రంప్ 'జెట్' వ్యాఖ్యలు

- రాహుల్ గాంధీ ప్రశ్నపై తీవ్రంగా స్పందించిన బీజేపీ
- ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వ్యాఖ్యలు
- దేశం నిజం తెలుసుకోవాలనుకుంటోందన్న రాహుల్ గాంధీ
- రాహుల్ గాంధీకి భారత్ కంటే పాక్ అంటేనే మక్కువ అని అమిత్ మాలవీయ విమర్శ
- పాకిస్థాన్ అధికార ప్రతినిధిలా మాట్లాడుతున్నారని మండిపాటు

**హైదరాబాద్ జూలై 20(సిద్దిపేట పవర్):**

ఆపరేషన్ సిందూర్ సమయంలో ఐదు జెట్లు కూలిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి. భారత్‌పాక్ మధ్య యుద్ధం ఆగిపోవడానికి తానే కారణమన ట్రంప్ గతంలో పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా ఆపరేషన్ సిందూర్ సమయంలో ఐదు జెట్లు కూలిపోయాయని చెబుతూ మరోసారి యుద్ధం నిలిచిపోవడానికి తన కృషి ఉందని చెప్పే ప్రయత్నం చేశారు.

ట్రంప్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "మోదీ గారూ, ట్రంప్ చెబుతున్న ఐదు జెట్ల వెనుక ఉన్న నిజం ఏమిటి? దేశం తెలుసుకోవాలనుకుంటోంది" అని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ ట్వీట్‌కు బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ కౌంటర్ ఇచ్చారు. ట్రంప్ ఏ దేశానికి చెందిన జెట్లు కూలాయనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేదని ఆయన గుర్తు చేశారు. అయితే రాహుల్ గాంధీ మాత్రం పాకిస్థాన్ అధికార ప్రతినిధిలా ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు.

రాహుల్ గాంధీది దేశద్రోహ మనస్తత్వమని అమిత్ మాలవీయ విమర్శించారు. జెట్ విమానాలు కూలాయని ట్రంప్ చెప్పినా, అవి ఏ దేశానికి చెందినవో వెల్లడించలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ యువరాజు తనను తాను పాకిస్థాన్‌కు చెందినవాడిగా అంగీకరించాలని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి తన దేశం కంటే పాకిస్థాన్‌పైనే ఎక్కువ మక్కువ ఉందని ఆయన ఆరోపించారు.

పాకిస్థాన్ ఇప్పటికీ ఆపరేషన్ సిందూర్ దెబ్బ నుంచి కోలుకోలేదని, అందుకే రాహుల్ గాంధీ బాధపడుతున్నారని అమిత్ మాలవీయ అన్నారు. మన దేశ సైన్యం పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పిన ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పడుతుందని ఆయన విమర్శించారు. భారత వ్యతిరేక భావన ఆ పార్టీకి గుర్తింపుగా మారిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ భారతీయుడో లేక పాకిస్థాన్‌కు చెందిన వారో స్పష్టంగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



# జీఎస్ఐతో ఎస్ఎల్‌బీసీపై సర్వే

**మొదటిపేజీ తరువాయి**

ముందుకుపోవాలని సూచించారు.

వరదలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని, ఇతరశాఖలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మిగిలిన 10 కిలోమీటర్ల ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ (ఎన్‌జీఆర్ఐ)తో పాటు భారత భూగర్భ సర్వే సంస్థ (జీఎస్ఐ) సహకారంతో ఏరియల్ లైడార్ సర్వేను నిర్వహించనున్నామని వెల్లడించారు. సొరంగపనుల్లో అనుభవం కలిగిన మాజీ ఇంజినీర్ ఇన్‌చీఫ్ జనరల్ హర్పల్‌సింగ్‌ను నీటిపారుదల శాఖకు గౌరవ సలహాదారుగా నియమిస్తున్నామని ప్రకటించారు. ప్రాజెక్టుల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ఇరిగేషన్‌శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆ దేశించారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కబ్జాకు గురైన నీటిపారుదలశాఖ భూములన్నింటినీ స్వాధీనం చేసుకోవాలన్నారు.



# రేవంత్ రెడ్డి పదవిని కొనుక్కున్నారని చెప్పింది కోమటిరెడ్డి సోదరులే: జగదీశ్ రెడ్డి

- వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్న జగదీశ్ రెడ్డి
- వాళ్లవి అన్నీ బ్లాక్‌మెయిల్ స్టేట్‌మెంట్లేనని విమర్శ
- రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేయనని రాజగోపాల్ రెడ్డి గతంలో చెప్పారన్న మాజీ మంత్రి

**హైదరాబాద్ జూలై 20(సిద్దిపేట పవర్):**

రేవంత్ రెడ్డి పీసీసీ పదవిని కొనుక్కున్నారని స్వయంగా కోమటిరెడ్డి సోదరులే ఆరోపించారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని అన్నారు. వారి వ్యాఖ్యలన్నీ బ్లాక్‌మెయిల్ స్టేట్‌మెంట్లేనని ఆయన అభివర్ణించారు.

వారు ఒక ప్రకటన చేసి వెంటనే రాజీ పడతారని ఆయన వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పదవిని కొనుక్కున్నారని చెప్పడమే కాకుండా, ఆయన నాయకత్వంలో పనిచేయబోమని రాజగోపాల్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి వద్దని చెప్పి పార్టీ వీడిన రాజగోపాల్ రెడ్డి తిరిగి అదే పార్టీలో కొనసాగుతున్నారని ఆయన అన్నారు. రాజగోపాల్ రెడ్డి మాటలను నమ్మేవారు అమాయకులే అవుతారని ఆయన పేర్కొన్నారు.



# విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

- జులై 23 నుంచి 26 వరకు మోదీ విదేశీ పర్యటన
- జులై 23 నుంచి 24 వరకు బ్రిటన్ లో పర్యటన
- 25, 26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటన



**నేషనల్‌బ్యూరో జూలై 20(సిద్దిపేట పవర్):**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 23 నుంచి 26 వరకు బ్రిటన్, మాల్దీవుల్లో నాలుగు రోజుల అధికారిక పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వాణిజ్యం, భద్రత మరియు ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా కొనసాగనుంది.

**బ్రిటన్ పర్యటన (జులై 23-24)**

బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఆహ్వానం మేరకు మోదీ జులై 2324 తేదీల్లో యూకేను సందర్శిస్తారు. మోదీ యూకేలో పర్యటించడం ఇది నాలుగోసారి. ఈ సందర్భనలో భారత్‌యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (సీఎస్‌పీ) పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, ఆర్థికం, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలపై చర్చలు జరుగనున్నాయి. అంతర్జాతీయ మరియు ప్రాంతీయ అంశాలపై కూడా ఇరు దేశాల నాయకులు చర్చించనున్నారు. ఈ సందర్భనలో భారత్‌యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై కూడా కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది.

**మాల్దీవుల పర్యటన (జులై 25-26)**

జులై 2526 తేదీల్లో మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తారు. మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇది మూడోసారి. అంతేకాదు, ముయిజ్జు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఏ దేశాధినేత లేదా ఏ దేశ ప్రధాని మాల్దీవుల్లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనలో మోదీ, మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో 'గౌరవ అతిథి'గా పాల్గొననున్నారు. 2024 అక్టోబరులో ముయిజ్జు భారత్ పర్యటనలో ఆమోదించిన 'భారత్‌మాల్దీవ్స్ సమగ్ర ఆర్థిక మరియు సముద్ర భద్రతా భాగస్వామ్యం' అమలు పురోగతిని ఇరు నాయకులు సమీక్షించనున్నారు. ఈ సందర్భన భారత్ 'నైబర్‌హుడ్ ఫస్ట్' (పొరుగు దేశానికి మొదటి ప్రాధాన్యత) విధానం మరియు 'విజన్ మహాసాగర్' కింద మాల్దీవులతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

# లిక్కర్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి రిమాండ్..

- ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం
- నిన్న మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసిన సిట్
- నేడు కోర్టులో హాజరు



**ఆంధ్రప్రదేశ్ జూలై 20(సిద్దిపేట పవర్):**

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు నిన్న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన ఏ4 నిందితుడిగా ఉన్నారు. దాదాపు 7 గంటల విచారణ అనంతరం శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో విజయవాడలోని సిట్ కార్యాలయంలో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది.

కోర్టులో మిథున్ రెడ్డి తరఫున న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించగా, సిట్ తరఫున కోటేశ్వరరావు వాదనలు వినిపించారు. తాము కస్టడీకి కోరుతున్నందు

న మిథున్ రెడ్డిని గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ కు పంపాలని సిట్ కోరగా, మిథున్ రెడ్డి ఓ ఎంపీ అని, ఆయనకు వై కేటగిరీ భద్రత ఉందని, ఆయనకు నెల్లూరు జిల్లా జైలులో ప్రత్యేక బ్యారక్ కేటాయించాలని న్యాయవాది నాగార్జునరెడ్డి కోరారు. పైగా మిథున్ రెడ్డి పార్లమెంటులో ప్యానెల్ స్పీకర్‌గా చేశారని, ఆయన అరెస్ట్ పై లోక్ సభ స్పీకర్ కు సమాచారం ఇవ్వాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది.

మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారుల్లో ఒకరని, లిక్కర్ పాలసీ రూపకల్పన, డొల్ల కంపెనీలకు ముడుపుల సరఫరా వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించారని సిట్ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేసిన సిట్, మిథున్‌రెడ్డితో సహా మొత్తం 40 మంది ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలిపింది.

ఈ కుంభకోణం వల్ల రాష్ట్ర ఖజానాకు సుమారు 3,200 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా. మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై వైసీపీ నాయకులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసును సృష్టించారని, వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే, సిట్ మాత్రం ఈ కేసులో గట్టి ఆధారాలు సేకరించినట్లు పేర్కొంది.

# దుబ్బాక పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 20 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా మైసమ్మ తల్లికి బోనాల సమర్పించారు ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ వానలు బాగా పడాలని రైతన్నలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై లు గంగరాజు,కీర్తి రాజు ఏఎస్ఐలు సందాని శ్రీనివాస్ హరి సింగ్ కానిస్టేబుల్ లక్ష్మి, జర్నలిస్టులు ఆకుల శ్రీనివాస్, యదరం భాస్కర్ గౌడ్, వెంకటేశ్వర్లు, కృష్ణం గారి కృష్ణారెడ్డి, స్వామి, మూర్తి నరేష్ రెడ్డి, గజం కళ్యాణ్, కత్తెర నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నా!

- లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలు
- సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్ జూలై 20(సిద్దిపేట పవర్):**

లాల్‌దర్వాజ బోనాల సందర్భంగా సింహవాహిని అమ్మవారిని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ దర్శించుకున్నారు. దర్శన అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శనం తర్వాత మంత్రి పొన్నంమీడియాతో మాట్లాడుతూ... ఆషాఢ మాస బోనాల సందర్భంగా లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని.. మంచి వర్షాలతో పాడి పంటలు సంవృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నా అని చెప్పారు.

'గత నెల 26న గోల్కొండ బోనాలతో ప్రారంభమై.. జూలై 1 బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, 13వ తేదీ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు, ఈరోజు లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు జరుపుకుంటున్నాం. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. హైదరాబాద్ బోనాల ఏర్పాట్లలో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, పోలీస్, దేవాదాయ శాఖతో సమన్వయం చేసుకొని ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం. హైదరాబాద్ ప్రజలు బోనాల పండగకు ఆతిథ్యం ఇచ్చారు. అమ్మవారి కటాక్షం, లక్ష్మి కటాక్షం, విద్యా కటాక్షం ఉండేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి. అమ్మవారి బోనాల సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

'ఎంతో ఘనంగా బోనాల ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో జరుపుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రజల తరుపున ఈ సమాజాన్ని, రాష్ట్రాన్ని క్షేమంగా చూడాలని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిగా చూడాలని కోరుకున్నాము. ఆలయానికి తరలి వచ్చిన వేలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఎంతో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉంది. బోనాల ఉత్సవాలకు 20 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఈ ప్రాంత అభివృద్ధి, దేవాలయ అభివృద్ధికి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాం' అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు రూ. కోటి నజారానా

- పాతబస్తీ కుర్రోడికి నగదు పురస్కారం ప్రకటించిన ప్రభుత్వం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి..
- రాహుల్ సిప్లిగంజ్ యువతకు మార్గదర్శకుడు :సీఎం రేవంత్

**హైదరాబాద్ జూలై 20(సిద్దిపేట పవర్):**

సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని పేర్కొన్నారు.

**పాతబస్తీ నుంచి ఆస్కార్ వరకు..**

హైదరాబాద్.. పాతబస్తీ కుర్రాడైన రాహుల్ సిప్లిగంజ్.. తన సింగింగ్ టాలెంట్‌తో అంచెలంచెలుగా ఎదిగాడు. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాటతో అంతర్జాతీయ స్థాయిలో సంగీత ప్రియులను అలరించాడు. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే! ఆస్కార్ అవార్డు పొందిన తర్వాత రాహుల్‌కు 2023 మే 12న టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి రూ.10 లక్షల నగదు ప్రోత్సాహం అందించారు.

**గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్‌లోనూ..**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కోటి రూపాయల నగదు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వం నుంచి బహుమతి ఉంటుందని సీఎం రేవంత్ చెప్పారు. నేడు (జూలై 20న) పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు రూ.కోటి నజరానా ప్రకటించారు.





## పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో దూల్మిట్ట మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమం

**సిద్దిపేట పవర్ దూల్మిట్ట జూలై 20** సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పళ్ళ రాజశేఖర్ రెడ్డి సహకారంతో డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ధూళిమిట్టww మండలం జాలపల్లి గ్రామంలో మంజూరు ఐనా ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ ముదిరాజు . బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు ఇండ్లకు ముగ్గు పోసుకున్న శుభ సందర్భంలో లబ్ధిదారులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు జాలపల్లి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## హమాలీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం..

**సిద్దిపేట పవర్ దుబ్బాక ప్రతినిధి జులై:20** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2025 అంబేద్కర్ సీనియర్ దళిత నాయకులు ఆస ముత్యం ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించిన విషయం విదితమే.. ఈ సందర్బంగా దుబ్బాక హమాలీ సంఘం (సిఐటీయూ ) ఆధ్వర్యంలో అవార్డు కు ఎంపిక అయిన అస ముత్యం ( కండక్టర్ ) ను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనార్టీ ల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు రచయితలకు కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయడం సంతోషకార విషయం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషన్, మాద్గుల ఎల్లం, రవీందర్, వేములవాడ ఎల్లం తోపాటు తదితరులు ఉన్నారు.

## ఎల్లమ్మను దర్శించున్న రజినీకాంత్ రెడ్డి..

**ఆలయ కమిటి ఆధ్వర్యంలో సన్మానం**

**సిద్దిపేట పవర్ దుబ్బాక ప్రతినిధి జూలై 20** దుబ్బాక మండలం పెద్దగునవిల్లి గ్రామంలో ఉన్న శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రజనీకర్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ... ఎన్నో మహిమలున్న అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అని అదే విధంగా మా గ్రామానికి దగ్గరలో ఉన్న శ్రీ రేణుక మాత దేవాలయం మొదటిసారి దర్శించుకోవడం జరుగుతుందని, కాబట్టి రాబోయే రోజుల్లో అమ్మవారి సేవలో సేవ చేయడానికి ముందుంటానని రజనీకా రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తమ వెంట స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మకు సిద్దిపేట సివిల జడ్జి ప్రత్యేక పూజలు

**ఆలయ కమిటీ చైర్మన్ ఎల్పుల మహేష్ శాలువాతో సన్మానించారు**

**సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 20 ప్రతినిధి**

దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో ఉన్న శ్రీ రేణుక మాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సిద్దిపేట సివిల్ జడ్జ్ సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులు.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి జ్ఞాపికగా ఫోటోను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, ఉపాధ్యక్షులు మల్లు గారి ప్రభాకర్, అద్వకేట్ పత్తిరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# డూప్లికేట్ సరుకులు అమ్ముతున్న మార్వాడీలు

**సిద్దిపేట పవర్ వరంగల్ జూలై 20**

వరంగల్ నగరంలో నకిలీ ఎలక్ట్రికల్ వైర్లు, స్విచ్ లు, ఇతర సామాగ్రి డూప్లికేట్ సరుకులు అమ్ముతున్న పలు మర్వాడీలు... పలుమార్వాడి దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసుల రైడ్, లక్షల రూపాయలు సరుకులు స్వాధీనం... రాష్ట్రం మొత్తం ఇలానే ఉంది... ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో పాతుకుపోయిన మార్వాడీలు...కుదేళ్లు అవుతున్న స్థానిక వ్యాపారస్తులు... పేరుకే స్థానిక వ్యాపారస్తుల యూనియన్లు...మార్వాడీల మోచేతి నీళ్లు తాగి స్థానిక వ్యాపారస్తుల పొట్ట కొడుతున్న యూనియన్ల లీడర్లు... అతి తక్కువ ధరకే డూప్లికేట్ వస్తువులు అమ్మి సొమ్ము చేసుకుంటూ తెలంగాణలో సామ్రాజ్యాన్ని స్థాపించుకుంటున్న ఉత్తరాది వ్యాపారస్తులు...గతంలో సైకిల్ పై వచ్చిన మార్వాడీలు ఇప్పుడు డూప్లెక్స్ హౌసులు, విల్లాలు, ఏసీ కార్లు కొంటున్నారు... స్థానిక వ్యాపారస్తులు మాత్రం అప్పులు చేసి వ్యాపారాల్లో నష్టపోతున్నారు,




అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు... యూనియన్లతో యూనియన్ల లీడర్లు కడుపు నింపుకుంటున్నారు, సొమ్ము చేసుకుంటున్నారు... ఇటువంటి డూప్లికేట్ వ్యాపారస్తుల ఆట కట్టించిన వరంగల్ పోలీసులకు స్థానిక వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## పోతారంలో మహంకాళి అమ్మవారి ఘనంగా ఉత్సవాలు

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- దుబ్బాక మండలం పరిధిలోని తన స్వగ్రామం గ్రామం పోతారంలో శ్రీ మహంకాళి బోనాలకి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 20 ప్రతినిధి** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గతంలో హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల ఉత్సవాల కోసం బీఆర్ఎస్ కోట్లాది రూపాయలను విడుదల చేసింది.. ప్రతి చిన్న గుడికి ఉత్సవాల నిర్వహణ ఖర్చులను విడుదల చేసేది. ఉత్సవాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉత్సవాలను విజయవంతం చేసేది.. ఆషాడ మాసంలో బోనాలతోపాటు ముస్లిం బక్రీద్ పండగ సైతం వచ్చినప్పుడు గంగా జమున తహజీవుగా సౌభాతృత్వంతో నిర్వహించేది. బోనాల మరుసటి రోజు సోమవారం సెలవుదినంగా ప్రకటించింది సైతం కేసీఆర్ ప్రభుత్వమే... బోనాలను బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించింది మన టీఆర్ఎస్ ప్రభుత్వమే... తెలంగాణ భోనాలు అచ్చమైన పల్లె సంస్కృతికి సంకేతం నిఖార్సయిన గ్రామ సంప్రదాయానికి సందేశం.. అనాది విశ్వాసాలను ఆధునిక శైలులను సమన్వయంచేసిన తెలంగాణా జీవన పతాకం.. ప్రతి సమాజం, జాతి తన అస్తిత్వాన్ని. తనదైన ప్రత్యేకతని వెల్లడి చేసే అంశాలలో దాని సాంస్కృతిక వ్యక్తీకరణలు ముఖ్యమైనవి. అలాంటి సాంస్కృతిక వ్యక్తీకరణలలో అత్యంత ప్రభావవంతమైనవి ఆ జాతి, సమాజం నిర్వహించుకునే పండుగలు, పబ్బాలు, పర్వదినాలు, ఉత్సవాలు అని చెప్పాలి.

అటువంటి వాటిలో బతుకమ్మ, బోనాలు అత్యంత కీలకమైనవి. ఈ పండుగలు ఈ తెలంగాణ గడ్డమీద పుట్టి. అనూహ్యంగా కొనసాగుతూ ప్రజల హృదయ స్పందనకు నిలువుటద్దంలా నిలిచాయి. భోజనం' అనే మాటకి గ్రామీణ వ్యావహారిక పదం బోనం.తమని, తమ కుటుంబాన్ని, తమ జాతి ప్రజలని చల్లగా చూడాలని, రోగం, కష్టం, కరువు, విపత్తుల నుంచి తమను రక్షించాలని దేవతలను కోరుకుంటూ, వారి ఆగ్రహానికి గురికాకుండా వారిని సంతృప్తి పరచడానికి అనాదికాలంలోని ఆదిమ జాతుల ప్రజలు ఎన్నుకొన్న మార్గం బోనం పండుగ.కాలాలు మారినా, తరాలు మారినా, శాస్త్రీయత, ఆధునికత, సాంకేతికత ఎంత ఎదిగినా, మన ఆచారాలు ఏ మాత్రం పడలని తీరుకు సజీవ సాక్ష్యాలు ఈ బోనాల ఉత్సవాలు.. ముఖ్యంగా వ్యాధులకి, మరణాలకి, కరువు కాటకాలకి, దేవతలు లేదా శక్తుల ఆగ్రహమే కారణమని నమ్మారు. అందుకే ఆ కాలంలో తమ గ్రామం లేదా తెగని జనం సంరక్షించేందుకు తమదైన ప్రత్యేక గ్రామీణ ప్రతీకలతో కూడిన దేవతని పూజించడం ఆరంభించారు. ఈ కార్యక్రమంలో కొత్త కిషన్ రెడ్డి. అంజిరెడ్డి. నిమ్మల భాస్కర్ గౌడ్. గ్రామస్తులు వివిధ కుల సంఘాల అధ్యక్షులు మాజీ తాజా సర్పంచ్. వార్డు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి తాజా మాజీ కౌన్సిలర్ మార్కంటి కనకయ్య రూ.4000/ ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :**గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి 3 వార్డులో గత వారం క్రిందట అనారోగ్యంతో మర్కంటి సాయిరాజ్ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యంతో ఉండాలని అన్నారు. కుటుంబమును మరో సారి మర్కంటి కనకయ్య ముదిరాజ్ తాజా మాజీ కౌన్సిలర్, లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఓదార్చి వారికీ ధైర్యం చెప్పి రూ. 4000/లు అందజేశారు. ఆయన వెంట వార్డు అధ్యక్షులు శ్రీరాం మల్లేశం, బీ అర్యస్ నాయకులు మర్కంటి కిష్టయ్య, మర్కంటి రాజానర్సింహా, మర్కంటి నర్సయ్య తదితరులు ఉన్నారు.





## చిరుతపులిని చూసి రైతుల భయాందోళన

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై మిరుదొడ్డి 20 ప్రతినిధి**

చిరుత పులిని చూసిన రైతులు భయంతో పరుగులు తీసిన ఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది. అక్బర్ పేట భూంపల్లి మండలం జంగపల్లి, అల్మాజీపూర్, గాజులపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతం వద్ద రైతులు చిరుత పులి సంచారాన్ని గుర్తించారు. వెంటనే అటవీశాఖ అధికారులకు తెలియజేయడంతో అక్కడికి చేరుకున్న అధికారులు పాదముద్రల ఆధారంగా చిరుతపులిగా నిర్ధారించారు. సుమారు ఒక సంవత్సరం వరకు చిరుత వయస్సు ఉంటుందని అంచనా వేశారు. వ్యవసాయ కులాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని బీట్ ఆఫీసర్ మధుబాల సూచించారు. వ్యవసాయ పొలాల వద్ద పశువులను కట్టి వేయవద్దని, సాధ్యమైనంతవరకు ఇంటి వద్దకు పశు వులను తీసుకొచ్చుకోవాలన్నారు. వ్యవసాయ పొలాల వద్దకు రైతులు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని అవగాహన కల్పించారు. చుట్టుపక్కల వ్యవసాయ పొలాల వద్ద ఎక్కడైనా చిరుత ఆనవాళ్లు కనిపిస్తే తెలియజేయాలని తెలిపారు.




## మంత్రి వివేక్ వెంకటస్వామి ను కలిసిన అజ్జు యాదవ్.

**సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 20.**

హైదరాబాద్ నుండి రామగుండం వెళ్తున్న లేబర్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్, మైనింగ్ అండ్ జియాలజీ శాఖల మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ స్టేజి వద్ద కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మంత్రి ని శాలువాతో సత్కరించారు,మంత్రి వారిని ఆప్యాయంగా పలకరించి పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని,పార్టీని మరింత అభివృద్ధి కోసం ప్రతి కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు.అజ్జు యాదవ్ చిన్నకోడూరు మండల పలు సమస్యలపై, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మంత్రి తో చర్చించడం జరిగిందని తెలిపారు. మంత్రి ప్రతి అంశంపై సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,భైరోజు రమేష్ చారి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుగ్యాని వెంకటేశం,కొండం ప్రభాకర్ రెడ్డి, గాలిపల్లి నరసయ్య, కొట్టే సంపత్,దుగ్యాని శేఖర్,పిండి దేవయ్య,బైరోజు సంపత్,సందబోయిన మల్లయ్య,మాజీ ఎంపీటీసీ గంగా సరిత పర్షరాములు, శ్రీనివాస్,దొంతరబోయిన సాంబమూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.

## చల్లాపూర్ లోపాముకాటుతో యువ రైతు మృతి....

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 20 ప్రతినిధి**



వ్యవసాయ భూమిలో పెరిగిన గడ్డి తొలగిస్తుండగా, ప్రమాదవశాత్తు పాముకాటుకు గురైన యువ రైతు ఆసుపత్రికి తీసుకువచ్చే లోగా మృతి చెందిన ఘటన దుబ్బాక పురపాలికలోని చెల్లాపూర్ మూడవ వార్డు పరిధిలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కే.కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం చెల్లాపూర్ మూడవ వార్డుకు చెందిన కంకణాల రవి (39) వ్యవసాయం చేస్తూ, భార్యా, ఇద్దరు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తన వ్యవసాయ పొలంలో పెరిగిన గడ్డిని చెక్కెందుకు మరో వ్యక్తితో కలిసి తెల్లవారుజామున పొలానికి వెళ్లాడు. అక్కడ పొలంలో గడ్డిని తొలగిస్తుండగా, ప్రమాదవశాత్తు పాము అకస్మాత్తుగా రవిని కాటు వేసింది. దీంతో భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో వెంటనే రవిని చికిత్స నిమిత్తం దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి, అప్పటికే రవి మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆస్పత్రి మార్చురీకి తరలించారు.మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్

**జనగామ నియోజకవర్గంలోని నర్మెట మండల కేంద్రంలో సుమారు ఏడు లక్షల రూపాయల (7,00,000) సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ_**

**సిద్దిపేట పవర్ నర్మెట జూలై 20**

జనగామ జిల్లా నర్మెట్ట మండల కేంద్రలోని కె ఎస్ ఆర్ గార్డెన్స్ నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ సీఎంఆర్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు.... నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజలు అనారోగ్య కారణాలతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ. ఏడు లక్షల రూపాయలు(7,00,000) మంజూరయ్యాయి.. చెక్కులను బాధిత కుటుంబాలకు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అందజేశారు. ఇందులో చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన దొమ్మాట మల్లయ్య గారికి 60 వేల రూపాయల చెక్కును, సొంటె రామచంద్రం గారికి 30 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, పిసిసి అధ్యక్షులు శ్రీ. మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ.పొన్నం ప్రభాకర్ గౌడ్ మన భువనగిరి ఎంపీ శ్రీ.చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,పేదలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు.నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి సీఎం సహాయ నిధి నుంచి కోట్లరూపాయల సాయం అందించినట్లు చెప్పారు. భవిష్యత్‌లో ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో సాయం అందజేస్తానని తెలిపారు. మన జనగామ నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా అనారోగ్యంతో బాధపడుతున్న వారు స్థానికుల నాయకులు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఆపదలో ఆసుపత్రిలో చేరిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో.. ముస్త్యాల గ్రామ శాఖ అధ్యక్షులు ఎలికట్టె శ్రీనివాస్ గౌడ్,గ్రామ ప్రధాన కార్యదర్శి యెల్లు శ్రీనివాస్ రెడ్డి, గౌరవ సలహాదారులు బూరుగు నాగయ్య,ఎలికట్టె నర్సింలు,ఎన్ ఎస్ యు ఐ మండలాధ్యక్షులు బండారు సతీష్,సోషల్ మీడియా కన్వీనర్ మేడిపల్లి చందు, యూత్ నాయకులు గోల్డ్ స్మిత్ రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఆషాఢ మాసం బోనాల మహోత్సవం

- డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఆషాఢ మాసం బోనాలు
- బోనాల మహోత్సవంలో ముఖ్యతిథిగా మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి


సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఆషాఢ మాసం బోనాలు శ్రీ ముత్యాలమ్మ, శ్రీ పోచమ్మ తల్లి అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో సమర్పించారు. ఆషాఢ మాసం బోనాల మహోత్సవంలో ముఖ్యతిథి గా ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవార్ల దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, ఆషాఢ మాసం బోనాలు సమర్పించే మహత్తర కార్యక్రమం వైభవంగా నిర్వహించడం అభిందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు బ్రాహ్మణపల్లి బిక్షపతి, ఉత్తునూరి సంపత్, బోనాల మహోత్సవ కమిటీ సభ్యులు దయాకర్ బిక్షపతి, సాయి శివమణి, సత్యానందం ఖాసిం,వినోద్ వెంకటేశం దినేష్, ప్రవీణ్ నరేష్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.




## అమ్మవారిని దర్శించుకున్నా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందజేస్తా**

జగదేవపూర్ తెలంగాణ రాష్టంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. కొండ పోచమ్మ చైర్మన్ కప్పర అను గీత శాలువాతో సన్మానించారు. గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధిలో తన వంతు సాయం చేస్తానన్నారు.ప్రతి ఏటా కొండ పోచమ్మ అమ్మ వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడిపంటలు పండి ప్రజలు సుఖసంతోషాలతో అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు.అనంతరం ఆలయ చైర్మన్ కప్పర అనుగీత మాట్లాడుతూ భక్తుల కోసం వసతి గృహాలు రేకుల షెడ్లు తదితర అభివృద్ధి పనుల కొరకు వినతి పత్రం అందించారు. దానికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీభవన్ పిఆర్ఓ హరిప్రసాద రావు తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్ , తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పార భాను ప్రకాష్ రావు, చాట్లపల్లి మాజీ ఎంపీటీసీ సావిత్రి నర్సింలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మహంకాళి అమ్మవారు అందరిని చల్లగా చూడమ్మా...

- మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు..
- మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి...

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**

హవెలిఘనపూర్ మండలంలోని సర్ధన గ్రామంలో మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో భాగంగా మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆదివారం మహంకాళి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...మహంకాళి అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ చల్లగా చూడాలని, పాడిపంటలతో సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, గ్రామ అధ్యక్షులు కాపు కిషన్ ,నాయకులు సతీష్ రావు, రాజేశ్వరరావు,మేకల సాయిలు, రామచంద్ర రెడ్డి సాప సాయిలు, ఆలయ కమిటీ సభ్యులు కమ్మరి శ్రీనివాస్ వడ్ల విఠల్ ప్రసాద్, రాములు,సిద్ధిరాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...




## కాళికాదేవికి ఘనంగా స్వర్ణకారుల సంఘ బోనాలు...

**మొక్కులు చెల్లించుకున్న స్వర్ణకారులు...**
**పోతరాజుల విన్యాసాలు...**

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**

మెదక్ పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బోనాల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు యువకులు ముత్యాలతో బోనాల ఉత్సవం ముందుకు సాగింది. రాత్రి బోనాలు కాళికాదేవి ఆలయంలో సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవంలో అర్చకులు బద్ధోజు శివరామ చారి, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు పూనా రవిచారి, పట్టణ అధ్యక్షులు ఏలేశ్వరం బ్రాహ్మ చారి, ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల వేణు, కోశాధికారి సరాపు కాశీనాథం, ఆలయ కమిటీ అధ్యక్షులు బ్రాహ్మ చారి చెన్నోజీ మహేష్, నల్లనాగుల రాజు, యువత అధ్యక్షులు మత్తోజు రవి, చెన్నోజీ నరేష్, మైలవరం నవీన్, ప్రతినిధులు లక్ష్మికంతం, సుంకోజు బ్రాహ్మ చారీ,జెఎల్ శ్రీనివాస్, రాచపల్లి శ్రీనివాస్, చెన్నోజీ చంద్ర మౌళి, స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.





## సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

నాగార్జునసాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నాగార్జునసాగర్‌లోకి 67,800 క్యూసెక్కులు చేరడంతో నీటి నిల్వ 564.4 అడుగుల్లో 242.72 టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నిండాలంటే ఇంకా 69 టీఎంసీలు అవసరం. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజుల్లో నాగార్జునసాగర్ నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,56,327 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 68 వేల క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నాయి.



## బోనం సమర్పించిన కలెక్టర్ దంపతులు...

- బోనాల పండుగ, భక్తి, సాంప్రదాయ పండగ...
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**

నల్ల పోచమ్మ అమ్మ వారికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని తారక రామ నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అయన సతీమణి శ్రీజ అమ్మ వారికి బోనం తీసుకు వచ్చి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల విశిష్టతను గురించి కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. పండుగను ఆషాడ మాసంలో జరుపుకుంటారు, ఇది సాధారణంగా జూలై లేదా ఆగస్టు నెలలో వస్తుందని. ఈ పండుగలో, స్త్రీలు అమ్మవారికి నైవేద్యంగా బోనం (అన్నం) సమర్పిస్తారని చెప్పారు. అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే బోనం (అన్నం), పాలు, బెల్లం, నూనె ఇతర పదార్థాలతో తయారు చేస్తారని చెప్పారు. నగరంలో ఆషాడమాసంలో జరిగే బోనాలు గ్రామాల్లో శ్రావణమాసంలో జరుగుతాయి. గ్రామాల్లో కులవృత్తుల సంప్రదాయం ప్రకారం బోనాల వేడుకలను భారీ ఎత్తున నిర్వహిస్తారు. పండుగ మొదటి చివరి రోజులలో ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు చేస్తారన్నారు...



## దుబ్బాక పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

**దుబ్బాక సిద్దిపేట పవర్ జూలై 20 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా మైసమ్మ తల్లికి బోనాల సమర్పించారు ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ వానలు బాగా పడాలని రైతన్నలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్సైలు గంగరాజు,కీర్తి రాజు ఏఎస్ఐలు సందాని శ్రీనివాస్ హరి సింగ్ కానిస్టేబుల్ లక్ష్మి, జర్నలిస్టులు ఆకుల శ్రీనివాస్, యడరం భాస్కర్ గౌడ్, వెంకటేశ్వర్లు, కృష్ణం గారి కృష్ణారెడ్డి, స్వామి, మూర్తి నరేష్ రెడ్డి, గజం కళ్యాణ్, కత్తెర నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు...

**కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్...**

**మెదక్ (సిద్దిపేట పవర్ ) ప్రతినిధి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్‌లో అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.

కళాశాల విద్యా శాఖ సంచాలకుల ఉత్తర్వుల ప్రకారం 2025 26 విద్యా సంవత్సరానికి మంజూరైన పోస్టుల వివరాలు: కామర్స్ 1 కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ -4 ఇంగ్లీష్ - 3 హిందీ - 1 పొలిటికల్ సైన్స్ 1 తెలుగు - 3 జీవాలజీ - 1 అర్హతలు.. సంబంధిత సబ్జెక్టులో కనీసము 55% మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎస్,సి, ఎస్టీ, అభ్యర్థులకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో కనీసము 50% మార్కులు ఉన్న వారు కూడా అర్హులు. సంబంధిత సబ్జెక్టులలో పీహెచ్.డి. లేదా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎన్ఈటి)

లేదా స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎస్ఈటీ) ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. పీహెచ్.డి. లేదా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎన్ఈటీ) లేదా స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎస్ఈటీ) ఉత్తీర్ణులైన అభ్యర్థులు లేని సందర్భములో బోధనా అనుభవము ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి, అనుభవము ఉన్న అభ్యర్థులు, జూలై 23, బుధవారం, సాయంత్రం 4:00 గంటల లోపు కళాశాలలో ప్రత్యక్షంగా దరఖాస్తు ఫారమ్‌ను సంబంధిత విద్యార్హత పత్రాలను జతచేసి సమర్పించవలసిందిగా కోరారు. దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు జూలై 24, గురువారం ఉదయం 11:00 గంటల నుండి కళాశాల ప్రాంగణంలో డెమో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయబడును...

